

# యానాం కథలు

దాట్ల దేవదానం రాజు



# యానాం కథలు

దాట్ల దేవదానం రాజు

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

# YANAM KATHALU

(a collection of short stories)

BY DATLA DEVADANAM RAJU

© Writer

Cover Design : AKBAR

First Edition : October 2012

For Copies : Datla Devadanam Raju
8-1-048, udayini
Zacria nagar
YANAM- 533 464
Ph: 0884-2321096
Cell: 94401 05987
Email: datladeva@gmail.com
Blog: datlaraju.blogspot.com

Palapitta Books
Visalandhra Book House
Navodaya Book House

Printed at : Charita Impressions
Azamabad
Hyderabad
Ph.040-2767 8411

Price : ₹ 100/-

పదకొండు మంది పుట్టి పోయాక
బతికి బట్టకట్టే జన్మనిచ్చిన
మా అమ్మ **సూర్యనారాయణమ్మ**

అనుక్షణం నను కాపాడుతూ
పట్టుబట్టి కథాయాత్ర చేయిస్తున్న
నా సహచరి **ఉదయ భాస్కరమ్మ** లకు

ఈ సూర్యకిరణాల వెలుగు
నా అక్షరాల పత్రహరితమౌతున్నందుకు...

**కృతజ్ఞతలతో**

కథల్ని హత్తుకుని ముందుమాటల అలంకారం
తొడిగిన నిలువెత్తు సహృదయ సంతకం - కె.శివారెడ్డి

ముఖపత్ర రచనతో సొబగులు దిద్దిన
నవీన గీతల మాంత్రికుడు - అక్బర్

| | |
|---|---|
| కథకునిగా భుజం తట్టిన | గొల్లపూడి మారుతీరావు<br>ఏ.ఎన్.జగన్నాథశర్మ, శ్రీరమణ<br>గుడిపాటి, నండూరి రాజగోపాల్<br>ఇంద్రగంటి శ్రీకాంతశర్మ<br>వేమూరి బలరామ్, తెలకపల్లి రవి<br>పూడూరి రాజిరెడ్డి, పి.చిరంజీవినీకుమారి |
| ఆప్యాయత కురిపించే | ఆవంత్స సోమసుందర్<br>డా. ఆలూరి విజయలక్ష్మి<br>వాడ్రేవు వీరలక్ష్మీదేవి, అద్దేపల్లి ప్రభు<br>మాకినీడి సూర్యభాస్కర్, డా. దివాకర్ |
| అభిమానించి ప్రోత్సహించే | మల్లాది కృష్ణారావు, ఆకెళ్ళ రవిప్రకాష్<br>అద్దేపల్లి రామమోహనరావు, శిఖామణి<br>జి.సుబ్బారావు, నామాడి అప్పారావు,<br>యర్రా సుబ్రహ్మణ్యేశ్వరరావు<br>చింతా కొండలరావు గార్లకూ |
| అచ్చం నా ముఖంలానే గీసిన | ముమ్మిడి నాగప్రసాద్ (చిన్నారి) |
| అందంగా ముద్రించిన | గుడిపాటి,<br>పాలపిట్ట వారికీ... కృతజ్ఞతలు |

- దాట్ల దేవదానం రాజు

# ఒక కవీ, కథకుని గురించి

**'యా**నాం కథలు' కథాసంపుటిలో వున్న 'తోడుదీపం' కథ చదివిన తర్వాత, "దాట్ల దేవదానంరాజుని కథకుడుగాదని గానీ, మంచి కథకుడుగాదని గానీ, కథామర్మాలు తెలియనివాడనిగానీ" అని అనే సాహసం కథాప్రేమికుడెవడూ చేస్తాడని అనుకోను. కథ ఎత్తుకున్న దగ్గర నుంచి, కథని బ్రేక్ చేసే పద్ధతి ద్వారా, చివరిదాకా పాఠకుణ్ణి తనవెంట తీసుకెళ్ళే తీరు అద్భుతం.

నిజానికి ఈ కథలు చదవకముందు, దేవదానంరాజుని కథకునిగా పెద్ద impression లేకుండానే చదవటం మొదలెట్టా. ఆయన అంతకుముందు 2002లో అచ్చేసిన 'దేవదానంరాజు కథలుగానీ', 'సరదాగా కాసేపు' రాజకీయ వ్యంగ్య కథలుగానీ మనసుపెట్టి చదవలేదో, ఆయా కాలాల సందర్భాలనుబట్టి అవి నామీద అంత ముద్రవేయలేదో తెలియదు. కథకుడిగా రాజు విషయంలో నేను చీకట్లో వున్నట్టే– ఏర్పరుచుకోవాల్సిన చనువు ఏర్పరుచుకోలేదనే– దిగాల్సినంత లోతుకు దిగలేదనే;

దానికి కారణం ఆయన కవిగా యిచ్చిన impression, వేసిన బలమయిన ముద్ర కారణం. దాట్ల దేవదానంరాజంటే కవే– త్వరత్వరగా ఎదిగొచ్చిన కవే– ఆలస్యంగా నాట్లు చేసినా పంట సకాలంలో చేతికొచ్చినట్టే. కాస్త ఆలస్యంగా సాహిత్య రంగప్రవేశం చేసినా– ఆ gap కనపడకుండా విరివిగా సృజన వ్యాసంగం జరిగింది. ఒక ఆధునిక వ్యక్తీకరణ పట్టుకోవటంలో– అటు భావంలోనూ, యిటు భాషలోనూ సఫలీకృతుడయ్యాడు. ఆలస్యంగా మొదలెట్టినవాళ్ళు వర్తమానవు వత్తిళ్ళ వల్లా, సంక్లిష్ట సందర్భాల వల్ల వస్తువు పుష్కలంగానే వుంటుంది. ఆ కాలానుకను గుణమయిన ఆధునిక వ్యక్తీకరణ కవసరమయిన భాష సంపాయించుకోవటంలో కొంచెం యిబ్బంది పడాల్సి వస్తుంది. తనదయిన అభివ్యక్తీ, తన భాష తాను సృష్టించుకోలేకపోతే, తనదయిన శైలీ నిర్మాణాలు సాధించటం కష్టమౌతుంది. దేవదానంరాజు ఆ gap కనపడనీయకుండా అటు భాషలోనూ ఇటు భావంలోనూ

ఒక అత్యద్భుతమయిన ఆధునిక వ్యక్తీకరణ సాధించాడు. యిది అపూర్వం. తనదయిన కవిత్వ పరిభాష తను ఎన్నుకున్నాడు, సాధించాడు–

1954లో పుట్టిన దేవదానంరాజు, మొదటి కవితా సంపుటి 1997లో అతని 43వ ఏట అచ్చయింది. అక్కడ నుంచి 2012లో అచ్చయిన 'పాఠం పూర్తయ్యాక' అతని ఆరవ కవితా సంపుటి.

అలాగే రెండు దీర్ఘ కవితలు రాశాడు. రైతు నేపథ్యం నుంచి ఎత్తుకున్న 'ముద్రబల్ల' 2004, వృద్ధాప్యపు క్లేశాల నేపథ్యం నుంచి వచ్చిన 'నాలుగోపాదం' 2010.

అందుకని దాట్ల దేవదానంరాజు కవిగానే కళ్ళముందు మెదులుతాడు. అతను సర్వశక్తులు కేంద్రీకరించింది ఈ దశాబ్దంన్నరలో కవిత్వం మీదే– ఈ పదిహేను సంవత్సరాల్లో తన్నుతాను ఏరకంగా సన్నద్ధం చేసుకున్నాడు, నిర్మించుకున్నాడు, మలుచుకున్నాడు– మొక్కవోకుండా– ఎలా నిలబడ్డాడు అన్నదే ముఖ్యం– ఎప్పుడు మొదలు పెడితే మాత్రమేమిటి? ఏ రకంగా పనిచేశావు ఏం సాధించావు అన్నదే ముఖ్యం. కవిగా దేవదానంరాజు అది సాధించాడు– ఖచ్చితంగా పేరు తీసేసి ఒక పద్యమిస్తే యిది దేవదానంరాజు పద్యమని గుర్తు పట్ట గలిగిన తనదయిన ఒక ముద్రను సాధించాడు.

అందుకని ఈ కథల సంపుటికి నాలుగు మాటలు వ్రాయమన్నప్పుడు నా మానసిక స్థితి ఏమిటి? రాజు కథకుడిగా నాకంతగా ఆనని దశ. అతని అధ్యయనం, సాధనాక్రమమంతా కవిత్వానికి సంబంధించినదేనని.

కానీ ఈ కథా సంపుటిలో కథలన్నీ చదివాక మళ్ళా వెనక్కి వెళ్ళి 'దాట్ల దేవదానంరాజు' కథలు మళ్ళీ చదివాక – నా అభిప్రాయం తప్పని తేలింది.

నిజానికి దేవదానంరాజుని సాహిత్య లోకానికి పరిచయం చేసింది, ఈ వచన సాహిత్యమే. అతని సాహిత్యపు orientation అంతా వచన సాహిత్యం ద్వారానే. సాహిత్యం పట్ల అపారమయిన ప్రేమని ఒక లాలసతనీ పెంచుకున్నదీ వచన రచనలు చదవటం ద్వారానే–

'దేవదానంరాజు కథలు'గానీ, 'యానాంకథలు'గానీ చదువుతుంటే, గొప్ప ఆనందం, ఆశ్చర్యం–

నేననుకోవటం కథకుడికి, గొప్ప కథకుడికి ఉండాల్సిన మొదటి లక్షణం– తనదయిన ఒక Narrative అద్భుతమయిన కథాకథన పద్ధతి.

మన జానపద మౌఖిక కథకులు సాధించిన కథాకథన పద్ధతి, ఏదో యితనిలో యింకిపోయిందనిపించింది.

రైతాంగపు నేపథ్యం నుంచి వచ్చిన దేవదానంరాజుకివన్నీ కొత్తగాదు. తను కథకునిగా జన్మించాక, ఆ తొలినాళ్ళ రైతుకూలీల కథాకథన పద్ధతిని అందిపుచ్చు కున్నాడనిపించింది. ఆ జానపద కథకులు కథ చెప్పే పద్ధతిలో అంత రుచి ఎందుకు? అంతే– సరాసరి జీవితం నుంచి, జీవనానుభవం నుంచి ఒక చమత్కార భూయిష్టమయిన జానుకవిత్వ శైలిలో వాళ్ళు పలుకుతారు గాబట్టి – ఆ నేర్పేదో, ఆ కౌశలమేదో యితనిలో పరోక్షంగా యింకిపోయింది. ఎంత హాయిగా కథ చెబుతాడు. అతని కవిత్వమూ అంత హాయిగా సరళంగా సాంద్రంగా మన లోపలి వేళ్ళు కదిలిస్తూ–

కవి, కథకుడూ– పరస్పర పూరకాలేమో, ప్రేరకాలేమో– కథ రాసేటప్పుడు కవి అంతర్లీనంగా వుంటాడేమో; కథ వింటాడేమో, తనూ వంత పలుకుతాడేమో– అలాగే కవిత్వం రాసేటప్పుడు కథకుడు అదృశ్య పాఠకుడేమో– ఒక కథాకథన స్పర్శ కవిత్వానికిస్తాడేమో– వీళ్ళిద్దరిమధ్యా ఒక అవగాహనా, అవ్యక్త అనుబంధ ముందేమో– అది చోదకశక్తిగా పనిచేస్తుందేమో– ఆ కెమిస్ట్రీ ఏమిటో, ఆ రసాయనిక చర్య ఏమిటో– మనకు తెలియదుగానీ– పాఠకుణ్ణి లోగొనే ఒక శక్తి, అలా వెంట తీసుకుపోయే ఒక ఆకర్షణ వుంది.

అందుకని కథకునిగా రాజు– కవిగా రాజుతో సమానుడే. ఆశ్చర్యం గొలిపే ఒక శైలీ సంవిధానం వుంది– ఆయనదే అయిన ఒక కంఠస్వరం వుంది. దీనికంతకీ నేపథ్యం ఆయన రాయకుండా వున్న 40 సంవత్సరాల్లో వుంది. తను పుట్టి పెరిగిన భౌగోళిక జీవన నేపథ్యంలోనూ, తనదే అయిన ఒక అనుభవంలోనూ వుంది.

ఈ కథాసంపుటికి 'యానాం కథలు' అని పేరు పెట్టాడు. ఈ కథలన్నింటి లోనూ ప్రత్యక్ష పరోక్షంగా యానాం వెన్నెముక వుంది. యానాం ప్రాణముంది. యానాం గాలి, యానాం వెలుతురు, యానాం పరిమళం వుంది. యానాందే అయిన స్పర్శ వుంది. జీవధార వుంది.

ప్రాదేశికత, నిర్దిష్టత– కేంద్రమే. అయినా కవితగానీ కథగానీ అక్కడే నిలవదు. అది, ఆ నిర్దిష్ట సందర్భంనుంచి, సంఘటన నుంచీ, అనుభవం నుంచీ పుడుతుంది. పెరుగుతుంది, విస్తరిల్లుతుంది, క్రమంగా విశ్వమంతా అల్లుకుం టుంది.

'తోడుదీపం' కథని ఒక్క యానాంలోనే ఫిక్స్ చేయలేదు. విశ్వజనీనానుభవం అవుతుంది. సాహిత్యం ఎల్లలు దాటటమంటే యిదే. ముఖ్యమయిన మానవ సారాన్నిదేన్నో అది తడుతుంది, మేల్కొల్పుతుంది. మానవ సంబంధాల్లోవున్న గాఢతని, ఐక్యతని, ప్రేమనీ పంచుకునే తత్వాన్ని అది అద్భుతంగా అందిస్తుంది.

ఒక పరిపక్వ దశలో కవిత్వం అందుకున్నాడు, కథనందుకున్నాడు- అతని అధ్యయనం, ఆలోచన, ఆచరణ- అనురాగపు స్పర్శ- అన్నింటినీ సువర్ణంగా మార్చే శక్తినిచ్చింది. తన్ను తన్ను విమర్శించుకుని, విశ్లేషించుకుని, విభాగించుకుని మళ్ళీ ఐక్యం చేసుకునే ఒక విధానాన్ని రాజుగారు తన కవిత్వం ద్వారానూ, కథల ద్వారాను సాధించారనుకుంటా-

'యానాం చరిత్రను' రాశాడు- స్థల కాలాల గతాన్ని అధ్యయనం చేశాడు- చరిత్రని పొరలు పొరలుగా వలిచి చూశాడు- చరిత్రని వర్తమానంతో అనుసంధించి వాటి మధ్య సంబంధాన్ని ఒక నిర్మాణప్రక్రియగా రికార్డు చేయదల్చి కథలూ, కవితలు రాస్తున్నాడు.

"ఒక కథకుడి జీవితంలోని బయటి పొరల్ని విప్పాల్సి వచ్చినప్పుడు, లోపలి తెరల్ని చీల్చాల్సి వస్తున్నప్పుడే కథ పుడుతుందని నా అభిప్రాయం. అక్షరాన్ని స్వేచ్ఛగా ఎగరేస్తూ మూలాన్ని ప్రతిబింబించటమే కథ చేసే పని అని గుర్తిస్తున్నాను. ఎన్నో జవాబుల్ని రాబట్టుకుని నన్ను నేను సముదాయించుకుంటేనే ఈ కథల్ని రాయగలిగాను"

దేవదానంరాజు కథకి ముందుమాటలాంటి 'ఒక నేను'లోని వాక్యాలు.

ఈ వాక్యాల అర్థాన్ని తర్జుమా చేసుకుంటూ, తను కవిత్వం, కథ రెండూ రాస్తున్నాడనిపిస్తుంది.

అతనికి మనఃపూర్వక అభినందనలు-

**- శివారెడ్డి**

16-10-2012

# ఆకట్టుకునే కల్పనా చాతుర్యం

'యానాం కథలు' తెలుగు పాఠకలోకానికి ఒక సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నాయి. ఫ్రెంచి పాలన ప్రభావంలో అనేక మలుపులు తిరిగిన యానాం ప్రజల జీవన పార్శ్వాల్ని ఎంతో ఆర్ద్రంగా చిత్రించారు దాట్ల దేవదానం రాజు. యానాంలోని ఒకనాటి సామాజిక జీవితాన్ని, జీవనోత్సాహాన్ని, సంఘర్షణని ఈ కథల ద్వారా రికార్డు చేశారు. ఫ్రెంచి పాలనకు వ్యతిరేకంగా యానాం ప్రజల పోరాటానికి సంబంధించిన ఆనవాళ్ళను రికార్డు చేసిన సాహిత్యం ఇప్పటివరకు లేదు. ఆ కొరతను దేవదానం రాజు తీర్చారు.

కవిగా సుప్రసిద్ధుడైన దాట్ల దేవదానం రాజు కథా రచనలోనూ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కథ ఎత్తుగడ, కథనం, శైలీశిల్పాల విషయంలో నేర్పు చూపించారు. కథావస్తువు 'యానాం'. కథ అంటే కళారూపం. కనుక కథలో ఉండాల్సిన సౌందర్యానికి భంగం ఏర్పడకూడదు. వాతావరణ చిత్రణ అలనాటి పరిస్థితులకు అనుగుణంగా ఉండాలి. పాత్రల చిత్రణ, పాత్రల స్వభావాలు, ఆలోచనా ధోరణి కథా ఔచిత్యానికి తగినట్టుగా వ్యక్తం కావాలి. ఈ స్పృహ రచయితకు ఉందని ఈ కథలు చదివితే అర్థమవుతుంది. ఉదాహరణకు 'కథోర్ జియ్'లో సాంబశివుని పాత్రని రచయిత చిత్రించిన తీరును ఇక్కడ చదవండి:

"సాంబశివుడిలో పట్టుదల పెరిగింది. గట్టిగా స్తంభాన్ని కౌగిలించుకుని కాసేపు అలాగే ఉండిపోయాడు. శరీరంలోంచి రగులుతున్న వేడి సెగలు కొవ్వును కరిగించిందేమో పట్టు దొరికి పైకి ఎగబాకాడు. అక్కడ కొంచెం సేపు ఊపిరి నెమ్మదిగా తీస్తూ కదలకుండా ఉండిపోయాడు. ఈ టెక్నిక్ పనిచేసినట్లుంది. సమయం తీసుకుంటూ అంచెలంచెలుగా లక్ష్యానికి చేరువకు చేరుకునేంతలో జర్రున కిందకి జారిపోయాడు."

ఉద్విగ్నతతో పాఠకుడు కథలో లీనం కావడానికి తగిన టెక్నిక్‌ని రచయిత ఉపయోగించారు. ఫ్రెంచి అధికారుల పాలన మీద యానాం ప్రజలు విభిన్న

కోణాల్లో సంబంధించారు. దీనికి సంబంధించిన ఆనవాళ్ళు చాలా కథల్లో కనిపిస్తాయి. 'తీర్పు వెనుక' కథలో తన కుర్చీలో కూర్చున్నందుకు ఒక బ్రాహ్మణుడిని అవమానించి, హింసించిన ఫ్రెంచి అధికారి తీరును యానాంవాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తారు. అధికార దురంహకారంతో ఒక బ్రాహ్మణుడి పట్ల అవమానకరంగా వ్యవహరించడం పట్ల కుపితులవుతారు. దొర చేత క్షమాపణ చెప్పిస్తారు. అయితే ఫ్రెంచి పాలకులు ఏర్పాటు చేసిన కోర్టులు ఫ్రెంచి అధికారులకు అనువుగా వ్యవహరించిన ఉదంతాలు ఎలా వున్నాయో రచయిత ప్రస్తావించారు.

యానాం చరిత్రలో కులానికి సంబంధించిన విభిన్న పార్శ్వాల్ని దేవదానం రాజు చిత్రించారు. ఫ్రెంచి పాలకులు కులాచారాల్ని పట్టించుకోలేదు. కానీ నాటి సమాజంలో కులవివక్ష వుంది. కుల దురంహకారంతో కొందరు అగ్రకులస్థులు అమానవీయంగా ప్రవర్తించేవారు. అదే సమయాన ఆత్మగౌరవం కోసం కొన్ని కులాల వారు సంఘటితమయ్యేవారు 'రథం లాగాలి', 'కొత్త నది' కథల్లో ఈ అంశాల్ని చూస్తాం.

స్త్రీ పురుష సంబంధాలు, వాటిలోని పలు పార్శ్వాలు ఈ కథల్లో ప్రత్యేకంగా చిత్రించారు. ఆయా సందర్భాల్లో వర్ణించిన ఘట్టాలు సౌందర్యాత్మకంగా వున్నాయి. ఫ్రెంచి సంప్రదాయాల్లో ప్రియుడి కోసం ప్రియురాలు, ప్రియురాలి కోసం ప్రియుడు అందించే సహకారం ఎలా వుంటుందో చెప్పిన తీరు ఆకట్టుకుంటుంది. జాతి, ఎల్లలు దాటి ప్రేమభావన అంకురించి, మరో మనిషి పట్ల ప్రగాఢమైన వాంఛగా రూపుదిద్దుకునే తీరుని చిత్రించిన విధానం బావుంది. కనుకనే 'కథోర్ జియ్' కథ ఈ సంపుటిలో ఒక ప్రత్యేక ఆకర్షణ. అలాగే 'ల'మూర్', 'తోడుదీపం' కథల సంవిధానం, కథనశైలిలో నిండుదనం వుంది. కథని దీప్తిమంతం చేయడంలో రచయిత చూపిన ప్రతిభ అసాధారణమైంది.

సన్నివేశాల కల్పన, పాత్రల చిత్రణలో సహజత్వం, ఆయా పాత్రల చిత్తవృత్తులు, అంతర్ బాహిర్ సంఘర్షణలు ఒక పద్ధతిగా వ్యక్తం చేయడంలో రచయిత చూపిన ప్రతిభ ముచ్చట గొల్పుతుంది. ముఖ్యంగా 'ల'మూర్' కథలో రొబేర్, కామాక్షిల పాత్రచిత్రణ, వారి మధ్యన అసంకల్పితంగా నెలకొన్న ప్రేమకు సంబంధించిన పార్శ్వాల చిత్రణ ఉద్విగ్న భరితమైంది. రచయిత ఊహాశాలిత, కల్పనా చాతుర్యం విస్మయానికి లోను చేస్తాయి. చారిత్రక సంఘటనల్ని నిన్నమొన్న జరిగిన సంఘటనలనిపించే రీతిగా చెప్పడం విశేషం.

కథని చెప్పడం కాదు దృశ్యమానం చేస్తారు దేవదానంరాజు. కథ చదువు

తుంటే దృశ్యాల పరంపర మనో యవనికపై ఆవిష్కృతమవుతుంది. యానాం పరిసరాల్లోని ప్రాకృతిక అందాలు మనసును పరిమళింపజేస్తాయి. చలం 'జీవితా దర్శం' నవల చదివితే భీమ్లీని చూడాలనిపించినట్టుగా దేవదానం రాజు 'యానాం కథలు' చదివితే యానాంని చూడాలన్న తపన కలుగుతుంది.

సాహిత్యంలో 'స్థానికత'కు ఇవాళ ఎంతో ప్రాధాన్యం వుంది. ఆ కోణంలోంచి చూసినప్పుడు ఈ కథల విలువ మరింత ఇనుమడిస్తుంది. ఎందుకంటే ఇప్పటి వరకు ఇతరులు ఎవరూ చూపని కోణాల్ని, జీవనపార్శ్వాల్ని దేవదానంరాజు ఈ కథల్లో చిత్రించారు. ఆంగ్లేయులకీ, భారతీయులకీ నడుమ సంబంధ బాంధవ్యాల గురించి చాలామంది కథలు రాశారు. కానీ ఫ్రెంచి ఏలుబడిలో వున్న భారతీయు లకీ, ఫ్రెంచివాసులకీ మధ్యన ఉన్న సంబంధాల గురించి ఎవరూ రాయలేదు. తొలిసారిగా విలక్షణమైన పద్ధతిలో ఆ సంబంధాల్ని, ఆ చారిత్రక సందర్భాల్ని ఈ కథల్లోకి తీసుకు వచ్చారు దేవదానంరాజు.

ఈనాటికీ ఫ్రెంచి పాలనకు సంబంధించిన ప్రభావాలు, అవశేషాలు యానాం మీద వున్నాయని ఈ కథలు చదివితే బోధపడుతుంది. యానాం చరిత్ర గురించి బొల్లోజు బాబా పుస్తకం రాశారు. యానాం చారిత్రక నేపథ్యంలోంచి దేవదానం రాజు ఈ కథలు రాశారు. అంతేగాక ఒక బృహత్ నవల రాయడానికి తగినంత ఇతివృత్తం వుంది. సామాజిక జీవితంలోని సకల పార్శ్వాల్ని సృజనాత్మక రూపంలోకి తీసుకు వచ్చేందుకు ఉపకరించే ప్రక్రియ నవల. రాయగల సామర్థ్యం వున్న రచయిత దేవదానం రాజు.

కవిత్వరచనలోనే కాదు, వచనరచనలోనూ వైవిధ్యాన్ని, కళా సౌందర్యాన్ని ఎంతో నైపుణ్యంతో అభివ్యక్తం చేసిన సృజనశీలి దేవదానం రాజు. వారి రచనా వ్యాసంగం మరింత విస్తృతినీ, విరాట్ రూపాన్నీ సంతరించుకోవాలి. ఏ ప్రక్రియకు ఉండే పరిమితి, పరిధి దానికి ఉండటం సహజం. ఆ విషయం తెలిసినందున వచన రచయితగా దేవదానంరాజు ప్రత్యేకంగా కనిపిస్తారు. అందువల్లనే వారి వచన రచన వ్యాసంగం మరింత చురుకుగా ముందుకు సాగాలన్నది ఆకాంక్ష.

**– గుడిపాటి**

# కథాక్రమం

1. పతాక సందేశం ........................................ 15
2. ఔను నిజం ........................................ 22
3. చిట్లిన దిగులు ........................................ 31
4. కథోర్ జియ్ ........................................ 40
5. తీర్పు వెనుక ........................................ 48
6. కొత్త నది ........................................ 59
7. మండువా లోగిలి ........................................ 66
8. బంగరు చూపు ........................................ 77
9. పూజకు వేళాయెరా ........................................ 85
10. రథం కదలాలి ........................................ 92
11. ల'మూర్' ........................................ 100
12. ఒప్పియం ........................................ 108
13. అవిశ్వాసం ........................................ 116
14. తోడు దీపం ........................................ 126
15. మాయ ........................................ 135
16. నదిని దాటాలి ........................................ 141
17. నీలివల ........................................ 146
18. భౌతికం ........................................ 156

# పతాక సందేశం

గొబేర్ పేరు వింటే చాలు అందరికీ భయమే.మాటలో చేతలో చిన్నపాటి తిరుగుబాటుని కూడ భరించలేడు. కఠినాతికఠినంగా శిక్షిస్తాడు. గొబేర్ దొర టాంగా రోడ్డు మీద వెడుతుంటే దుమ్ము రేగాల్సిందే. బాట కిరుపక్కల జనం వంగొంగుని నమస్కారాలు చేయాల్సిందే. ముందు నలుగురు జవానులు గుర్రాలపై దౌడు తీస్తారు. ఆ వెనుక దొర టాంగా. దొర చిద్విలాసంగా కూర్చుని చుట్టూ పరిశీలనగా చూస్తుంటాడు.

నెత్తి మీద గచ్చకాయరంగు టోపీ....అదేరంగు కోటు...చేతిలో పేము కర్ర...నోట్లో సిగార్..గుప్పుమని పొగ వదులుతూ...కాలు మీద కాలేసుకుని దొర దర్జా చూడాల్సిందే. “గిరోళ్ల వెంకన్నా..ఆడి సోకు సూడరా...! ఏడు సముద్రాలు దాటొచ్చి ఈడ రాజ్యమేలుతున్నాడు..ఎదవ సన్నాసులమైపోయాం, కదరా” కసిరెడ్డి బాపన్న ఒంటి ధూళి దులుపుకుంటూ ఆ దిశ కేసి చూసి తుపుక్కున ఉమ్మేస్తూ...

“గమ్మునుండరా...ఆడి సెవులకి ఈ మాటలు అంటితే బొక్కలిరగదీత్తాడు. తోలు వలిచేత్తాడు. ఒరేయ్ బాపన్నా, నీలాంటోడు దొర కొలువులో ఉండాలిరా”

“మనలాంటోడికి ఉద్యోగాలెక్కడివి?..మట్టికొట్టుకునేదాన్నైనా బిగుతైన ఆడదాన్ని సుబ్రంగా తానం చేయించి ఆడి కాడికి పంపాలి. ఆడికి నచ్చితే మరీమరీ కబురెట్టించుకుని మోజు తీరేలా చేయాలి. అలా చేసినోడే కొలువందు కుంటాడు” బాపన్న అన్నాడు.

“నారిగాడు అలా చేసాడనే కదా. అదొక్కటేనా.. చిన్నదొరకి పసందైన లేత గొడ్డు మాంసం మప్పిన సంగతో...?”

“అవన్నీ మనవల్ల కాదులే.అలా గోదారి గట్టుకెళ్లొత్తాను.”

బాపన్న లేచి నిలబడ్డాడు.

***

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1336**

* * *